




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఫిబ్రవరి 4, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ప్రచారానికి మిగిలింది వారమే

**సర్వేల్లో 90% కాంగ్రెస్‌కే సానుకూలం.. మునిసిపోల్స్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోండి**

**ఇన్‌చార్జి మంత్రులు అందర్నీ కలుపుకొని వెళ్లాలి.. రెండ్రోజులకోసారి జూమ్‌లో భేటీ**

**మంత్రులతో సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి.. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా సమీక్ష**

**వార్డుల్లో బీసీలకు 56 ఇచ్చినట్లు లెక్క.. రెబెల్ అభ్యర్థులు 2 లోపేనని గుర్తింపు**

హైదరాబాద్, ఫిబ్రవరి 3 : మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి ఇంకా వారం రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో కాంగ్రెస్ పార్టీ దూకుడు పెంచింది. ఈ కీలక దశలో మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ యంత్రాంగం మొత్తం క్షేత్రస్థాయిలోనే ఉండి పనిచేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎన్నికలను పార్టీ ప్రతిష్ఠకు సంబంధించినవిగా భావించి, సమిష్టిగా ముందుకు సాగాలని మంత్రులకు స్పష్టం చేశారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో మునిసిపల్ ఎన్నికలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన కీలక సూచనలు చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు. ఇన్‌చార్జులుగా వ్యవహరిస్తున్న లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలోని రాజకీయ పరిస్థితులపై మంత్రులు సమగ్ర నివేదికలను సీఎంకు సమర్పించారు. తాజా సర్వేలు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్నాయని సీఎం వెల్లడించారు. దాదాపు 90 శాతం మునిసిపాలిటీల్లో పార్టీ గెలుపు సాధిస్తుందనే అంచనాకు వచ్చినట్లు తెలిపారు. పార్టీ గుర్తుపై జరుగుతున్న ఈ ఎన్నికలను అత్యంత ప్రాధాన్యతతో తీసుకోవాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి తావు లేకుండా పనిచేయాలని మంత్రులకు సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు తమ పరిధిలోని స్థానిక నాయకులందరినీ కలుపుకొని వెళ్లాలని, పాతకొత్త నేతల మధ్య సమన్వయం సాధించాలని చెప్పారు. కొన్ని మునిసిపాలిటీల్లో నేతల మధ్య నెలకొన్న అంతర్గత విభేదాలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఓట్లు చీలకుండా చూసే బాధ్యత పూర్తిగా

(మిగతా 2వ పేజీలో)





## నేడు తెలంగాణకు నితిన్ నబీన్

**జాతీయ అధ్యక్షుడిగా తొలి పర్యటన**

**మహబూబ్‌నగర్‌లో భారీ కార్యకర్తల సమ్మేళనం**

**మున్సిపల్ ఎన్నికల వేళ కీలక సందేశం**

**లైవ్ స్ట్రీమింగ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వీక్షణ**

**పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెంచే యత్నం**

హైదరాబాద్, ఫిబ్రవరి 3: భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత నితిన్ నబీన్ మిశ్రా తొలిసారిగా తెలంగాణకు వస్తున్నారు. బుధ వారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటించి, పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశంలో పాల్గొననున్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎంవీఎస్ డిగ్రీ కాలేజ్ మైదానంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరుకానున్నారు. సమావేశాన్ని ఉద్దేశించి నితిన్ నబీన్ ప్రసంగించనున్నారు. మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన లైవ్ స్ట్రీమింగ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఈ సమావేశాన్ని వీక్షించనున్నట్లు

(మిగతా 2వ పేజీలో)



## నేనేం పాపం చేశాను?

**టికెట్ల వ్యవహారంపై జీవన్‌రెడ్డి ఆవేదన**

**వలసవాదులకు ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపణ**

**శిక్షించాలంటే నన్నే చేయండి: కాంగ్రెస్ సీనియర్ నేత**

**జెండా మోసిన వారికే అండగా ఉంటా**

జగిత్యాల, ఫిబ్రవరి 3: మునిసిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జగిత్యాల, రాయికల్ మున్సిపాలిటీలకు సంబంధించి బీఫామ్‌ల కేటాయింపులో నిబద్ధ కార్యకర్తలను పక్కనపెట్టి ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇచ్చారని ఆయన ఆరోపించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం విలేకరులతో మాట్లాడిన జీవన్‌రెడ్డి, పార్టీ కోసం నాలుగు దశాబ్దాలుగా పనిచేసిన తనలాంటి వారిని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. 'నేనేం పాపం చేశాను? తినే ముందు పల్లెం ఎత్తుకెళ్లినట్టుగా కార్యకర్తలను పక్కన పెట్టారు. రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని బలపర్చడమే నా తప్పా?' అని ప్రశ్నించారు. మునిసిపల్ ఎన్నికల కోసం క్షేత్రస్థాయి కార్యకర్తల అభిప్రాయాల మేరకు సర్వే నిర్వహించి జాబితా సిద్ధం చేశామని తెలిపారు. అయినా

(మిగతా 2వ పేజీలో)

**అమెరికాతో వాణిజ్య ఒప్పందం...**

## ప్రధాని మోదీకి సన్మానం

**వాణిజ్య ఒప్పందం కోసం మోదీ చేసిన కృషికి గాను సన్మానం**

**ప్రధానిని పార్లమెంటు ఆవరణలో సన్మానించిన ఎన్డీయే ఎంపీలు**

**'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు**



న్యూఢిల్లీ: భారత్‌తో ట్రేడ్ డీల్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఎన్డీయే ఎంపీలు సన్మానం చేశారు. ఈ ఒప్పందం కోసం మోదీ చేసిన కృషికి గాను వారు సన్మానం చేశారు. ఈ సన్మానం సమయంలో ఎంపీలు 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' అంటూ నినాదాలు చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. ఈ భేటీ నేపథ్యంలో మొదట మోదీని సన్మానించారు. అనంతరం పార్లమెంటులో ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహాలపై

(మిగతా 2వ పేజీలో)




# ఆశీర్వదించండి ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేరుస్తా: గుమ్మల సరిత మల్లేశం

## పైళ్ళ శేఖర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకొని అభివృద్ధిలో ముందుకు సాగుతా!





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 28వ వార్డు కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలిపిస్తే ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని తెలిపారు గుమ్మల సరిత మల్లేశం, ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం

- వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తా
- ట్రాన్స్ఫార్మర్ దగ్గర ప్రమాదాలు జరగకుండా జాలి ఏర్పాటు చేస్తా
- పరిశుభ్రమైన నీరు మరియు అండర్ డ్రైనేజీ మురికి కాల్వల ఏర్పాటు
- ప్రజలకు ఇబ్బందిగా ఉన్న వైన్స్ ను జనవాసాలకు దూరంగా ఏర్పాటు కు కృషి
- వార్డులో వాటర్ ఫిల్టర్ ఏర్పాటుకు కృషి
- పోచమ్మ గుడి కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి
- అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలతో ప్రతి కుటుంబానికి అందేలా కృషి

ఎన్నికల హామీలే కాకుండా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను, వార్డులో ఉన్న సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు 28వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుమ్మల సరిత మల్లేశం

# హైదరాబాద్‌లో ఫైర్ సేఫ్టీ పాఠాలు చెబుతున్న హైడ్రా

**హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాల నివారణకు హైడ్రా అవగాహన కార్యక్రమాలు**

**వరుస ప్రమాదాల నేపథ్యంలో నగర ప్రజలను అప్రమత్తం చేసేందుకు చర్యలు**

**ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల వాడకం, భద్రతా చర్యలపై ప్రాక్టికల్ డెమోలు**

**నిబంధనల అమలుకు వాణిజ్య సముదాయాలకు నెల రోజుల గడువు**

**నగరంలోని 30కి పైగా ప్రాంతాల్లో మాక్ డ్రిల్స్, అవగాహన సదస్సులు**



హైదరాబాద్ నగరంలో ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న అగ్ని ప్రమాదాల నేపథ్యంలో హైడ్రా అప్రమత్తమైంది. ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే లక్ష్యంతో ప్రజల్లో అగ్ని భద్రతపై అవగాహన కల్పించేందుకు నగరం నలుమూలలా భారీ ఎత్తున ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించింది. ముఖ్యంగా వాణిజ్య సముదాయాలు, జనసాంద్రత అధికంగా ఉండే ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఇటీవల నాంపల్లిలోని ఓ ఫర్నీచర్ షోరూంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంతో పాటు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో జరిగిన ఘటనలు ఈ చర్యలకు ప్రధాన కారణంగా నిలిచాయి. చాలా వాణిజ్య భవనాల్లో ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించడం లేదని అధికారులు జరిపిన తనిఖీల్లో వెల్లడైంది. ఈ నేపథ్యంలో, అగ్నిమాపక భద్రతా నిబంధనలను తు.చ. తప్పకుండా పాటించేందుకు వాణిజ్య సంస్థలకు నెల రోజుల గడువు ఇస్తూనే, మరోవైపు ఈ అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ ప్రమాదం సంభవిస్తే మంటలను ఎలా అదుపులోకి తీసుకురావాలనే అంశాలపై వివరిస్తున్నారు. ముఖ్యంగా ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల వినియోగం, మానవ ప్రమేయం లేకుండా మంటలను ఆర్పే ఆటోమేటిక్ వాటర్ స్ప్రింక్లర్లు, పొగను గుర్తించే స్మోక్ డిటెక్టర్ల పనితీరుపై ప్రాక్టికల్‌గా చూపిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. షాపులు, కార్యాలయాల్లో ఫైర్ ఎగ్జిట్ మార్గాలను గుర్తించడం, వాటిని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెబుతున్నారు. పంజాగుట్ట, మాదాపూర్, గచ్చిబౌలి-మియాపూర్, దిల్‌సుఖ్‌నగర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ క్లాక్ టవర్, అల్వాల్, బంజారాహిల్స్, శంషాబాద్, కొంపల్లి, నాంపల్లి వంటి 30కి పైగా ప్రధాన ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. కొన్ని చోట్ల ఫైర్ మాక్ డ్రిల్స్ కూడా నిర్వహించి, ప్రమాద సమయంలో సురక్షితంగా ఎలా బయటపడాలో కార్మికులకు, వ్యాపారులకు సూచించారు. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖకు చెందిన 101 నంబర్‌తో పాటు, హైడ్రా కంట్రోల్ రూమ్ నంబర్ 1070 లేదా మొబైల్ నంబర్ 9000113667కు ఫోన్ చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## పోటీదారులతో పోలిస్తే అమెరికాతో భారత్ మెరుగైన ఒప్పందాన్ని సాధించింది: పీయూష్ గోయల్

దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడకుండా పోటీదారులతో పోలిస్తే భారత్ మెరుగైన ఒప్పందాన్ని సాధించిందని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం భారత ఉజ్వల భవిష్యత్తుకు ఒక శుభసూచకమని ఆయన అన్నారు. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఈ ఒప్పందాన్ని ప్రధాని మోదీ కొలిక్కి తీసుకువచ్చారని అన్నారు. ఈ విషయంలో దేశమంతా ఆయనకు అభినందనలు తెలుపుతోందని అన్నారు. ఈ ఒప్పందంతో పేదలు, రైతులు, యువత, మత్స్యకారులకు అపారమైన అవకాశాలు లభిస్తాయని అన్నారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై పార్లమెంటులో ప్రకటన చేద్దామని భావించానని, కానీ రాహుల్ గాంధీ నేతృత్వంలోని ప్రతిపక్షం గందరగోళ పరిస్థితులను సృష్టించిందని అన్నారు. ఈ ఒప్పందంపై దేశాన్ని తప్పుదోవ పట్టించేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒప్పందంతో మన దేశ వ్యవసాయ, పశు సంవర్ధక, పాడి పరిశ్రమల ప్రయోజనాలను ప్రధాని మోదీ పరిరక్షించారని అన్నారు. నరేంద్ర మోదీ, ట్రంప్ మధ్య ఉన్న సత్సంబంధాల వల్లనే రెండు దేశాల మధ్య ఈ వాణిజ్య ఒప్పందం కుదిరిందని అన్నారు. సుంకాల తగ్గింపు ప్రకటన ట్రంప్ నుంచి వచ్చిందని, వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన తుది వివరాలను ఖరారు చేశాక, సంయుక్త ప్రకటన విడుదల చేస్తామని అన్నారు.

## మణిపూర్ నూతన ముఖ్యమంత్రిగా మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు ఖేమ్‌చంద్ సింగ్

**ఢిల్లీలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో కీలక నిర్ణయం**

**గతేడాది బీరేన్ సింగ్ రాజీనామాతో రాష్ట్రపతి పాలన విధింపు**

**ఫిబ్రవరి 12తో ముగియనున్న రాష్ట్రపతి పాలన**

**హింస తర్వాత గిరిజన ప్రాంతాల్లో పర్యటించిన తొలి మెయితీ నేతగా గుర్తింపు**




మణిపూర్‌లో ఏడాదిగా కొనసాగుతున్న రాజకీయ అనిశ్చితికి తెరపడింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా అసెంబ్లీ మాజీ స్పీకర్ యుమ్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు మంగళవారం ఢిల్లీలో జరిగిన బీజేపీ శాసనసభాపక్ష సమావేశంలో ఆయనను శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నట్లు పార్టీ ప్రకటించింది. రాష్ట్రంలో జాతుల మధ్య హింస ప్రజ్వరిల్లిన నేపథ్యంలో, అప్పటి ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ రాజీనామా చేయడంతో గతేడాది ఫిబ్రవరి 13 నుంచి మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన అమల్లో ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా బీజేపీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయంతో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. మెజారిటీ మైతీ వర్గానికి చెందిన ఖేమ్‌చంద్ సింగ్, గతంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. 2017, 2022 అసెంబ్లీ ఎన్నికల్లో సింగ్జమీ నియోజకవర్గం నుంచి బీజేపీ తరఫున గెలుపొందారు. ఖేమ్‌చంద్ సింగ్ శ్రీకృష్ణుని భక్తుడు. అంతేకాకుండా, సంప్రదాయ టేక్వాండో క్రీడలో 5వ డాన్ బ్లాక్ బెల్ట్ సాధించిన తొలి భారతీయుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. హింస చెలరేగిన తర్వాత ఇటీవల గిరిజన ప్రాబల్యం ఉన్న ఉఖ్రుల్, కమ్‌జోంగ్ జిల్లాల్లో పర్యటించిన తొలి మైతీ నేతగా ఆయన నిలిచారు. ముఖ్యమంత్రి ఎన్నిక ప్రక్రియ కోసం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చుగ్‌ను కేంద్ర పరిశీలకుడిగా నియమించింది. అధిష్ఠానం ఆదేశాలతో బీజేపీ, మిత్రపక్షాల ఎమ్మెల్యేలు ఢిల్లీకి చేరుకుని ఈ సమావేశంలో పాల్గొన్నారు. 60 మంది సభ్యులున్న మణిపూర్ అసెంబ్లీలో బీజేపీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉండగా, మిత్రపక్షాలైన ఎన్పీపీకి ఆరుగురు, ఎన్పీఎఫ్‌కు ఐదుగురు ఎమ్మెల్యేల బలం ఉంది.

## ఎంఐఎం పార్టీలో విషాదం.. సీనియర్ నేత అహ్మద్ పాషా ఖాద్రీ కన్నుమూత

**హైదరాబాద్‌లోని ఓవైసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూత**

**గత రెండేళ్లుగా కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న సీనియర్ నేత**

**చార్మినార్ నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన పాషా ఖాద్రీ**



హైదరాబాద్, ఫిబ్రవరి 3 : ఎంఐఎం పార్టీలో తీవ్ర విషాదం నెలకొంది. పార్టీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ నేత సయ్యద్ అహ్మద్ పాషా ఖాద్రీ (72) మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓవైసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గత రెండేళ్లుగా అనారోగ్యంతో ఉన్న పాషా ఖాద్రీ, 2025 నవంబర్ 30న అస్వస్థతకు గురవడంతో కుటుంబసభ్యులు ఆయన్ను ఓవైసీ ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్న ఆయన, పరిస్థితి విషమించడంతో మంగళవారం ఉదయం మరణించారు. అహ్మద్ పాషా ఖాద్రీకి ఏఐఎంఐఎం పార్టీలో ప్రత్యేక స్థానం ఉంది. ఆయన చార్మినార్ నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004, 2009, 2014, 2018 ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు సుల్తాన్ సలాహుద్దీన్ ఓవైసీకి అత్యంత సన్నిహితుడిగా, నమ్మకమైన సహచరుడిగా పేరుపొందారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు, యువ నాయకత్వానికి అవకాశం కల్పిస్తూ ఆయన యాకుత్‌పురా సీటు నుంచి తప్పుకున్నారు. దశాబ్దాలుగా పార్టీ జనరల్ సెక్రటరీగా కీలక బాధ్యతలు నిర్వర్తించిన పాషా ఖాద్రీ మరణంతో పాతబస్తీ రాజకీయాల్లో, ముఖ్యంగా ఎంఐఎం పార్టీలో తీరని లోటు ఏర్పడింది. ఆయన మృతి పట్ల పార్టీ శ్రేణులు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## నేడు తెలంగాణకు నితిన్ నబీన్

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తెలిపారు. అనంతరం అదే వేదికపై బహిరంగ సభ కూడా జరగనుందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న ఈ పర్యటన పార్టీకి కీలకంగా మారనుందని రాష్ట్ర బీజేపీ నాయకత్వం భావిస్తోంది. బూత్ స్థాయి కార్యకర్తలు, మున్సిపల్ నాయకులు, స్థానిక నేతలకు ఈ సమావేశం నూతన ఉత్సాహం, ప్రేరణను అందించనుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. నితిన్ నబీన్ పర్యటన తెలంగాణ బీజేపీకి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని రాంచందర్‌రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థాగత బలోపేతం, కార్యకర్తల మధ్య ఐక్యత పెంపు, ప్రజలతో పార్టీ అనుబంధాన్ని మరింత పటిష్టం చేయడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మహబూబ్‌నగర్‌తో పాటు సమీప ప్రాంతాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ నాయకత్వం పిలుపునిచ్చింది.

## ప్రచారానికి మిగిలింది వారమే

మంత్రులు, స్థానిక నాయకులదేనని స్పష్టం చేశారు. మునిసిపల్ ఎన్నికలపై వారం రోజుల పాటు పూర్తిగా దృష్టి సారించాలని సీఎం రేవంత్ సూచించారు. ముఖ్యంగా నిజామాబాద్, కరీంనగర్ కార్పొరేషన్లు, ఆదిలాబాద్, మెదక్ మునిసిపాలిటీల్లో మరింత శ్రమించాల్సిన అవసరం ఉందన్నారు. ఇకపై రెండురోజులకోసారి జూమ్ సమావేశాల ద్వారా ఎన్నికల పరిస్థితిని సమీక్షించనున్నట్లు తెలిపారు. సమీక్షలో బీసీ రిజర్వేషన్లపై కూడా చర్చ జరిగింది. వార్డులు, డివిజన్లలో సుమారు 56 శాతం మేర బీసీలకు కేటాయింపులు చేసినట్లు లెక్క తేలింది. అలాగే రెబెల్ అభ్యర్థుల సమస్యను చాలా వరకు నియంత్రించినట్లు పార్టీ అంచనాకు వచ్చింది. ఈ బెడద 12 శాతం లోపే ఉంటుందని భావిస్తూ, టీపీసీసీతో సమన్వయం చేసుకొని పూర్తిగా అదుపులో పెట్టాలని సీఎం సూచించారు. మునిసిపల్ ఎన్నికలు లేని జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీనియర్ నేతలను పరిశీలకులుగా నియమించాలని కూడా సమావేశంలో నిర్ణయించారు. గ్రేటర్ హైదరాబాద్, వరంగల్ వంటి జిల్లాల నేతలను ఎన్నికలు జరుగుతున్న మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు పంపనున్నారు.

## నేనేం పాపం చేశాను?

ఆ జాబితాను పక్కనపెట్టి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేను కూర్చోబెట్టుకొని అభ్యర్థుల ఎంపిక జరిగిందని ఆరోపించారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తమను, పరిస్థితులు మారగానే పక్కన పెట్టారని అన్నారు. జీవితంలో కాంగ్రెస్ జెండా పట్టని వారికి బీఫామ్‌లు కట్టబెట్టారని జీవన్‌రెడ్డి విమర్శించారు. తాను నిబద్ధత గల నాయకుడిగా కేసీఆర్‌పైనా పోటీ చేశానని గుర్తు చేశారు. గాంధీభవన్‌లో జరిగిన అంతర్గత సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హాజరుపై ప్రశ్నించానని, ఆ విషయంపై అభ్యంతరం ఉంటే తనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే కార్యకర్తలపై కోపం చూపడం సరైంది కాదన్నారు. పార్టీ నిబంధనలను ఎవరు ఉల్లంఘిస్తున్నారో స్పష్టంగా చెప్పాలని జీవన్‌రెడ్డి కోరారు. ప్రస్తుతం ఇది కాంగ్రెస్‌ను నమ్ముకున్న కార్యకర్తలు, వలసవాదుల మధ్య జరుగుతున్న పోటీగా అభివర్ణించారు. తాను జెండా మోసిన వారికే అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. చివరగా ప్రజలే న్యాయనిర్ణేతలని పేర్కొన్న జీవన్‌రెడ్డి, ఎవరు నిజమైన కాంగ్రెస్, ఎవరు కాదన్నది ప్రజలకు తెలుసన్నారు. కార్యకర్తల కోసం ప్రజల్లోకి వెళ్లి పోరాడుతానని తెలిపారు.

## అమెరికాతో వాణిజ్య ఒప్పందం.. ప్రధాని మోదీకి సన్మానం

ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశనం చేశారు. కాగా, భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందానికి ఇరు దేశాలు అంగీకరించిన విషయం తెలిసిందే. భారత్‌పై ప్రతీకార సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నామని ట్రంప్ వెల్లడించారు. ట్రంప్ ప్రకటనతో ఇప్పటిదాకా భారత్ ఉత్పత్తులపై 50 శాతం సుంకం ఉండగా ఇప్పుడు అది 18 శాతానికి తగ్గుతుంది. ఈ 50 శాతంలో రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు 25 శాతం అదనపు సుంకం కూడా ఉంది. ఇప్పుడు అదనపు సుంకాలను తొలగిస్తున్నట్లు అమెరికా తెలిపింది.

## లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత... 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

ఎస్.వెంకటేశన్, డీన్ కురియకోస్ ఉన్నారు. "ప్రతిపక్షాలకు తమ గళం వినిపించే హక్కు ఉంది, కానీ నిరసన పేరుతో సభను పూర్తిగా స్తంభింపజేయడం, ప్రొసీడింగ్స్ జరగకుండా అడ్డుకోవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధం" అని దిలీప్ సైకియా వ్యాఖ్యానించారు. అంతకుముందు, సరిహద్దుల్లో చైనా ఆక్రమణల అంశంపై చర్చించాలంటూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే రాసిన పుస్తకానికి సంబంధించిన ఓ మ్యాగజైన్ కథనాన్ని రాహుల్ ప్రస్తావించారు. అయితే, ధృవీకరించని వార్తా కథనాలను సభలో చదవకూడదని ప్యానెల్ స్పీకర్ సైకియా అభ్యంతరం తెలపడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా రాహుల్ స్పందిస్తూ.. "మాట్లాడటానికి నాకు ఎవరి అనుమతి అవసరం లేదు. నేను ప్రతిపక్ష నాయకుడిని.. నాకు పర్మిషన్ అనే పదం వాడటం సరికాదు" అని మండిపడ్డారు. తూర్పు లడఖ్‌లో ఘర్షణల వల్ల భారత సైనికులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై ప్రధాని స్పందన ఏమిటని రాహుల్ ప్రశ్నించారు. ఈ సమయంలోనే అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం జరిగింది. విపక్ష సభ్యులు వెల్ లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గందరగోళం మధ్యే సస్పెన్షన్ తీర్మానాన్ని ఆమోదించిన అనంతరం సభను మంగళవారానికి వాయిదా వేశారు. టీడీపీ ఎంపీ జి.ఎం. హరీశ్ బాలయోగి రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ, సభలో నిరసనల హోరు తగ్గకపోవడంతో ప్రసంగం కొనసాగలేదు.

## ప్రెసిడెంట్ పోలీస్ మెడల్స్ పొందిన సిఐఎస్ఎఫ్




కాప్రా, వార్తా మిర్రర్, ఫిబ్రవరి 3 :

2026 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మక ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీసెస్ తో సత్కరించినందుకు సిఐఎస్ఎఫ్ సిబ్బందిని డిఐజి ప్రదీప్ చంద్ర, కమాండెంట్ రాహుల్ సింగ్ గౌతమ్ లు అభినందించారు. డిఎఇ–1 హెడ్ క్వార్టర్స్ హైదరాబాద్ అసిస్టెంట్ కమాండెంట్ జేఏఓ ఎస్. ఇందిరా, సీఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్ ఎఫ్ సి హైదరాబాద్కు చెందిన ఏఎస్ఐ ఎక్సిఒ వై. నాగేశ్వరరావులకు సిఐఎస్ఎఫ్ యూనిట్లు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ప్రశంసాయోగ్యమైన కార్యసాధన వారి అచంచలమైన సమర్పణ భావాన్ని, చిత్తశుద్ధిని వారి ఆదర్శప్రాయమైన సేవకు అద్దం పడతాయని కొనియాడారు. వారి నాయకత్వం, ధైర్యం,నిబద్ధత సహోద్యోగులకు స్ఫూర్తినిచ్చాయని అన్నారు. ఈ గుర్తింపు సంవత్సరాల పాటు నిస్వార్థ సేవకు, కుటుంబం పట్ల చేసిన త్యాగానికి, సిఐఎస్ఎఫ్ పట్ల వృత్తి పరమైన నిబద్ధతకు నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డిఐజి ప్రణీత్ చంద్ర, కమాండెంట్ రాహుల్ సింగ్ గౌతమ్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారు సాధించిన విజయానికి అధికారులను అభినందించారు.



## స్వాగత ద్వారానికి 10 వేల రూపాయల విరాళం

కాప్రా, వార్త మిర్రర్, ఫిబ్రవరి 3: మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ పరిధిలోని నవోదయనగర్ బస్తీ కమాన్ నిర్మాణ పనులకు పది వేల రూపాయల నగదు ను టిఆర్ఎస్ లో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే నవోదయ నగర్ కాలనీ అధ్యక్షులు సింగపాక లింగం కు అందజేశారు. కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని, మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, డ్రైనేజీ ,విద్యుత్ రోడ్ల వసతులపై సాగించాలని వంజర ప్రవీణ్ సూచించారు. తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కొయ్యాడ జైపాల్ ,ఇంద్రాల సత్యనారాయణ , ముక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




**అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు కి ఎస్సీ ఆర్ పి ఎస్ 2026 డైరీ, క్యాలెండర్ లను అందజేసిన ఎస్సీ ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గంధం శివ శంకర్, గులాబ్ శ్రీనివాస్**

ఎల్బీనగర్ 3 ఫిబ్రవరి :రాచకొండ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కోటేశ్వరరావు కి ఎస్ సి ఆర్ పి ఎస్ 2026 సంవత్సరపు డైరీ మరియు క్యాలెండర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ చైర్మన్ గులాబ్ శ్రీనివాస్, ంఎతీజూం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గంగం శివ శంకర్, సికింద్రాబాద్ నాయకులు కె.నవీన్ రావు, ప్రభు షిండే తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం....

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ గుట్టల బేగంపేట్ లో రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఓరుగంటి యాదయ్య దంపతులు శంకరమ్మ, యాదయ్య, ఆధ్వర్యంలో మంగళవారం కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కళ్యాణ కార్యక్ర మానికిభక్తులుబస్తీవాసులు వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు పుచ్చుకున్నారు.



## నియోజక వర్గ స్థాయి సీఎం కప్ పోటీలకు అల్లీపూర్ విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 3

ఇటీవల అల్లీపూర్ లో జరిగినమండల స్థాయి వాలీబాల్, ఖో,కబడ్డీ, అథ్లెటిక్స్ నందు ప్రతిభ కనబరిచి 24 మంది విద్యార్థిని విద్యార్థులు త్వరలో జగిత్యాల లో జరిగే జగిత్యాల నియోజకవర్గ స్థాయి సి. ఎం. కప్పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, పీడీ క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సర్పంచ్ ఎంబరీ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ వినయ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పెద్దలు అభినందించారు.

# లింగంపల్లి గ్రామ అభివృద్ధిపై సర్పంచ్ శోభ పరమేశ్వర్ కీలక ప్రకటన

నవాబుపేట్ 03 ఫిబ్రవరి వార్త మిర్రర్:–

లింగంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు గ్రామ సర్పంచ్ శోభ పరమేశ్వర్ వెల్లడించారు. గ్రామంలో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న మౌలిక సదుపాయాల సమస్యలను దశలవారీ ప్రణాళికతో పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాల అమలులో ఉపసర్పంచ్ ప్రవీణ కుమార్ కూడా సమన్వయంతో పనిచేస్తూ పంచాయతీ కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామంలో ప్రధానంగా రోడ్లు దెబ్బతినడం, డ్రైనేజీ సరిగా లేకపోవడం, తాగునీటి సరఫరాలో అంతరాయాలు, వీధి దీపాల సమస్యలు ప్రజలు ఎక్కువగా ప్రస్తావించిన అంశాలుగా గుర్తించామని సర్పంచ్ తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రతి వార్డులో పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు సర్పంచ్ శోభ పరమేశ్వర్, ఉపసర్పంచ్ ప్రవీణ కుమార్ సంయుక్తంగా పర్యటనలు చేపడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ స్పష్టం చేశారు. పంచాయతీ కార్యాచరణలో పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం, సమస్యల తక్షణ పరిష్కారం అనే మూడు అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని వెల్లడించారు. గ్రామ ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తూ వారి అభిప్రాయాలు నేరుగా స్వీకరిస్తున్నామని, అభివృద్ధి పనుల పురోగతిపై ప్రజలకు సమాచారం అందిస్తున్నామని చెప్పారు. మహిళా సాధికారతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ డ్వాక్రా మహిళా సంఘాల కోసం ప్రత్యేక భవన నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నట్లు ప్రకటించారు. మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి అవకాశాల కోసం శాశ్వత వేదిక అవసరమని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఉపసర్పంచ్ ప్రవీణ కుమార్ పూర్తి మద్దతు అందిస్తున్నారని చెప్పారు. అదేవిధంగా గ్రామంలో



శుభ్రత కార్యక్రమాలు, పాఠశాల అభివృద్ధి, పచ్చదనం పెంపు, యువత భాగస్వామ్యంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలు, యువకుల బృందాలు, గ్రామ పెద్దల సహకారంతో గ్రామ అభివృద్ధిని ప్రజా ఉద్యమంగా మలుస్తున్నామని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సర్పంచ్ శోభ పరమేశ్వర్ కోరారు. ఐక్యతతో పని చేస్తే లింగంపల్లిని అభివృద్ధిలో ముందంజలో నిలపగలమని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపసర్పంచ్ ప్రవీణ కుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ బృందం సమిష్టిగా కృషి చేస్తోందని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రజలతో కలిసి ముందుకు సాగుతామని తెలిపారు.

# అయ్యప్ప స్వామి దేవాలయం స్థలం సమస్య పరిష్కారం కోసం కృషి

**బి.యన్ రెడ్డి నగర్ లో అయ్యప్ప దేవాలయ నిర్మాణం కోసం సంపూర్ణ సహకారం**

**కమిటీ సభ్యులకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హామీ**

ఎల్బీనగర్ 3 ఫిబ్రవరిబి ఏన్ రెడ్డి నగర్ కాలనీ లో అయ్యప్ప స్వామి దేవాలయం స్థలం వివాదం సమస్య పరిష్కారం కొరకు సహకరించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ యాది ముదిరాజ్, కమిటీ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అటవీ శాఖ అధికారులతో మాట్లాడి దేవాలయం స్థలం సమస్య పరిష్కరిస్తానని అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. అయ్యప్ప స్వామి దీక్ష సమయంలో ఈ ప్రాంతం నుండి పెద్ద ఎత్తున అయ్యప్ప దీక్ష తీసుకునే భక్తులు అధిక సంఖ్యలో ఉంటారని, వారికి వసతి కల్పించడం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. అన్ని వసతులతో కూడిన సువిశాలమైన అయ్యప్ప ఆలయ నిర్మాణం కోసం తన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులతో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సంఘమిత్ర యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 3

భీమన్న జాతర సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో సంఘమిత్ర (శివాజీ రెడ్డి) యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలు క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీల్లో సంఘమిత్ర (శివాజీ రెడ్డి) యూత్ జట్టు ప్రథమ స్థానాన్ని సాధించి రూ.5016 నగదు బహుమతిని గెలుచుకుంది. రెండో స్థానంలో టి.ఆర్.బి యూత్ జట్టు నిలిచి రూ.3016 నగదు బహుమతిని పొందింది. యువత క్రీడల్లో ముందుకు రావాలని, ఇలాంటి పోటీలు శారీరక దృఢత్వంతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని నిర్వాహకులు తెలిపారు. కబడ్డీ పోటీలను పీఈటీలు బందెల శ్రీనివాస్, ఆకు రాజేందర్, తాటిపాముల శ్యామ్ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర యూత్ అధ్యక్షుడు జిల్లాల సుధాకర్, సంఘమిత్ర రైతు సంఘం అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు తురుగ శ్రీధర్ రెడ్డి, పాలడుగు అనిల్, పాలడుగు విజయ్, విక్కీ, గంగారెడ్డి, సంతోష్, సురేష్, నాగరాజు, సుధర్శన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడి అరెస్టు.....

చందానగర్ వార్త మిర్రర్ : వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని పట్టపగలు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని చందానగర్ పోలీసులు, సైబరాబాద్ ఎస్ఓటీ, సీసీఎస్ బృందాలతో కలిసి అరెస్ట్ చేశామని చందానగర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శేరిలింగంపల్లి ఏసీపీ సిహెచ్ వై. శ్రీనివాస్ కుమార్ తెలిపారు. చందానగర్ పోలీసులకు రెండు చైన్ స్నాచింగ్లకు సంబంధించి రెండు వేర్వేరు ఫిర్యాదులు అందాయన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల 31వ తేదీ మధ్యాహ్నం బీహెచ్ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ కాలనీ పరిధిలోని రామాలయం టెంపుల్ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్న 72 ఏళ్ల వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును తెంచుకుని నిందితుడు పరారయ్యాడన్నారు. అదే సమయంలో సమీపంలోనే మరో 73 ఏళ్ల వృద్ధ మహిళను అడ్డగించి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడు రంగారెడ్డి జిల్లా లింగంపల్లి గోపినగర్కు చెందిన డి. రాజేష్ (32)గా గుర్తించామని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని, చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. శేరిలింగంపల్లి జోన్ డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, ఐపిఎస్., ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి పర్యవేక్షణలో శేరిలింగంపల్లి జోన్ అడిషనల్ డీసీపీ ఉదయ్ రెడ్డి నేతృత్వంలో ఈ కేసును



ఛేదించారు. అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీ సొత్తును రికవరీ చేసిన సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# బాపునగర్ ఈద్గా ను సందర్శించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్: శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపునగర్ లోని ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ఈద్గాను ముస్లిం మత పెద్దల ఆహ్వానం మేరకు పాల్గొని పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈద్గా ఒకేసారి వేల సంఖ్యలో ప్రజలను ఏకం చేస్తుందని ఇది కుల, మత, ఆర్థిక వ్యత్యాసాలు లేకుండా అందరూ భుజం భుజం కలిపి ప్రార్థించేలా చేస్తూ.. సామాజిక సమానత్వాన్ని చాటే ఒక పవిత్రమైన ప్రదేశమని పేర్కొన్నారు. ఈద్గా ను కాపాడుకునే భాధ్యత మనందరిపై ఉందని ఎవరు అపోహాలకు గురవద్దని ఏ చిన్న సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సహకారంతో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా తాను కార్పొరేటర్ గా గెలిచిన వెంటనే ముస్లిం సోదరుల కొరకు ఈద్గా ఆవరణలో స్టోన్ ఫ్లోరింగ్ వేయించానని, అది ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నందున సీసీ ఫ్లోరింగ్ వేయిస్తానని హామీ ఇచ్చారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని ఈద్గాను, కబురుస్తాన్ లలో పరిశుభ్రత పాటించాలని పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలైన సీసీ రోడ్డు, స్ట్రీట్ లైట్స్, వాటర్ సప్లై తదితరాలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించానని, సాధ్యమైనంత త్వరగా పనులను ప్రారంభించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాకీర్, ఇక్బాల్, రాజ్ కుమార్, ఆజాం, గఫర్, జావేద్, ఖాదర్ ఖాన్, అశోక్, షేబాజ్ యాబా, టిల్లు, తాహెర్, దస్తగిర్, అలీం, అజాజ్, షకీల్, రియాజ్, ముక్రం, షాకీర్, గౌస్, ఖలీం, మహేష్ చారీ,



ముంతాజ్ బేగం స్థానిక ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ కాంగ్రెస్ లో నాయకుల రాజీనామాలు

## వర్గపోరుతో కార్యకర్తలకు అన్యాయం..

## - రాయికల్‌లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతృప్తి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 3

జగిత్యాల జిల్లా రాయికల్ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో బీ-ఫారాల కేటాయింపులో అన్యాయం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కీలక నేతలు రాజీనామా చేశారు. కాంగ్రెస్ పార్టీ యువజన శాఖ పట్టణ అధ్యక్షుడు బత్తిని నాగరాజు, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు తాటిపాముల మమత పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం రాయికల్ పట్టణంలోని జేఏసీ ప్రెస్ క్లబ్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మ్యాకల రమేష్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తరఫున నిరంతరం ప్రజాసేవ చేస్తూ, గడపగడపకు వెళ్లి సభ్యత్వాలు నమోదు చేసిన నిజమైన కార్యకర్తలకు కాకుండా.. పార్టీలో సభ్యత్వం కూడా లేని వారికి బీ-ఫారాలు కేటాయించడం అత్యంత దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన కాంగ్రెస్ కార్యకర్తలు, సొంత ఖర్చులతో అహర్నిశలు పనిచేసినా వారికి అవకాశం ఇవ్వకపోవడం పార్టీ విధివిధానాలకు విరుద్ధమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఇది ఘోరమైన మోసమని అన్నారు. పట్టణంలో కాంగ్రెస్ పార్టీ తరఫున బీఆర్ఎస్‌కు చెందిన లీడర్లకు బీ-ఫారాలు కేటాయించారని ఆరోపణలు చేశారు. జిల్లాలోని ఇద్దరు పెద్ద నాయకుల మధ్య జరుగుతున్న వర్గపోరాటాల కారణంగా స్థానికంగా పనిచేసిన నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. తనకు 2వ వార్డులో బీ-ఫారం కేటాయించినప్పటికీ, కార్యకర్తల ఆవేదన, కన్నీళ్లను చూసి తాను పోటీలో నిలబడనని ప్రకటించారు. అనంతరం పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని నాగరాజు మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన తమలాంటి వారికి కాకుండా..కాంగ్రెస్ కండువా కూడా లేని వ్యక్తులకు టికెట్లు ఇవ్వడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తాను 9వ వార్డు నుంచి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీకి సిద్ధమైనప్పటికీ బీ-ఫారం ఇవ్వకపోవడంతో యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు తాటిపాముల మమత మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేసే మహిళా కార్యకర్తలకు గౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు 5వ వార్డులో బీ-ఫారం కేటాయించకపోవడంతో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం పూర్తిగా పోయిందని, ఈ ప్రభుత్వాన్ని తాము అంగీకరించేది లేదని స్పష్టం చేశారు.

# 59 మంది అభ్యర్థుల తుది జాబితా విడుదల చేసిన

# సహాయ జిల్లా ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి..



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 03


చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో జరగనున్న రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలు-2026 కు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. ఈ మేరకు పోటీలో నిలిచిన అభ్యర్థుల తుది జాబితాను ఎన్నికల అధికారులు అధికారికంగా విడుదల చేశారు. మొత్తం 20 వార్డులకు గాను వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు మరియు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు.వార్డుల వారీగా పోటీలో ఉన్న అభ్యర్థుల వివరాలు:1వ వార్డు,కొసనం రాకేష్ రెడ్డి ( కాంగ్రెస్), తూర్పునూరి మల్లేష్ గౌడ (బి ఆర్ఎస్) 2వ వార్డు, పోలేపల్లి లక్ష్మి (బీజేపీ), సూర్వి మంజుల ( కాంగ్రెస్), వల్లందాసు స్వాతి ( బి ఆర్ఎస్), బత్తుల రాజ్యలక్ష్మి ( ఇండిపెండెంట్)3వ వార్డు,లావణ్య పల్లె ( కాంగ్రెస్), కొయ్యలగూడెం సోనీ (బి ఆర్ఎస్), దీపిక రమణ గోని (బీజేపీ) 4వ వార్డు,గ్యార సుధాకర్ (బీజేపీ), లింగయ్య ముత్తయ్య దాసరి ( ఇండిపెండెంట్), ఇప్ప వెంకటేష్ ( కాంగ్రెస్), ఊదరి యాదయ్య (బి ఆర్ఎస్) 5వ వార్డు తోకల సాయికుమార్ (బీజేపీ), పెద్దగారి విగ్నేష్ కుమార్ ( కాంగ్రెస్), మొగులయ్య గట్టు (టి ఆర్ ఎ పి), కొయ్యడ శేఖర్ (బి ఆర్ఎస్), ధర్మేందర్ గౌడ్ కొండూరు ( కాంగ్రెస్ )6వ వార్డు,రావుల లక్ష్మి అలియాస్ బాసాని లక్ష్మి ( కాంగ్రెస్), బడేటి మమత (బి ఆర్ఎస్), ఆలే శ్రీలత (బీజేపీ), రావుల వసంత ( కాంగ్రెస్)7వ వార్డు,కాసర్ల మంజుల ( కాంగ్రెస్), కానుగు యాదమ్మ (బి ఆర్ఎస్ ), గుండు స్వరూప (జె ఎస్ పి)8వ వార్డు,బద్రి గాలయ్య ( కాంగ్రెస్), చుక్క యాదయ్య (బి ఆర్ఎస్), ఎర్ర భుజంగం ( ఇండిపెండెంట్)9వ వార్డు,మోగుదాల పావని ( కాంగ్రెస్), గుర్రం సంతోష్ కుమార్ (బీజేపీ), దండా అరుణ్ కుమార్ (సిపిఎం)10వ వార్డు,మనసం సంగీత (బీజేపీ), గోశిక సుమతి (సిపిఎం), దేప రమ్య ( కాంగ్రెస్)11వ వార్డు, గోశిక వినయ్ కుమార్ ( కాంగ్రెస్), పోలోజు శ్రీధర్ (బీజేపీ)12వ వార్డు,గుండాల శివకుమార్ (బీజేపీ), పాక చిరంజీవి ( కాంగ్రెస్), తాడూరు పరమేష్ ( బి ఆర్ఎస్)13వ వార్డు,గుండెబోయిన పూజిత (బి ఆర్ఎస్ ), బత్తుల వాణి ( కాంగ్రెస్), చెవిగొని స్వాతి శివకుమార్ (బీజేపీ)14వ వార్డు,ఉడుగు జ్యోతి ( కాంగ్రెస్), మార్గం పూజ (బీజేపీ), చింతల విజయలక్ష్మి ( బి ఆర్ఎస్ )15వ వార్డు,అంతటి విజయలక్ష్మి ( కాంగ్రెస్), గడ్డం ఇందిరా ( బి ఆర్ఎస్)16వ వార్డు: బత్తుల జయమ్మ (సిపిఎం), సంధ్యా వెన్ రెడ్డి ( కాంగ్రెస్) 17వ వార్డు: చింతల ఉమామహేశ్వరి ఏకగ్రీవం ఎన్నుకోవడం జరిగింది.18వ వార్డు,బుడ్డా సురేష్ (బీజేపీ), గుగులోతు అరుణ ( కాంగ్రెస్), సుల్తాన్ సురేందర్ కుమార్ (బి ఆర్ఎస్) 19వ వార్డు,బత్తుల శ్రీశైలం (సిపిఎం), పిల్లలమర్రి మధుసూదన్ ( కాంగ్రెస్), రమణగొని శంకరయ్య (బీజేపీ) 20వ వార్డు: గోశిక పురుషోత్తం (బీజేపీ), మహమ్మద్ అతార్ పాషా ( బి ఆర్ఎస్), హన్ను మహమ్మద్ ( కాంగ్రెస్)తుది జాబితా విడుదల కావడంతో చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

# మరో కొత్త వైరస్ టెన్షన్.. కోవిడ్ కంటే డేంజర్.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి..



ప్రపంచం కోవిడ్ నుండి కోలుకుంటుండగా, ల బర్డ్ ఫ్లూ కొత్త ప్రమాదంగా మారింది. ఇది జంతువుల నుండి మనుషులకు వ్యాపిస్తే, కోవిడ్ కంటే తీవ్రమైన మహమ్మారి కావచ్చు. ప్రస్తుతానికి మనుషులకు చాలా అరుదుగా సోకుతున్నప్పటికీ, భవిష్యత్ పరిణామాలపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి..మరో కొత్త వైరస్ టెన్షన్.. కోవిడ్ కంటే డేంజర్.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి..ప్రపంచం కోవిడ్ భయం నుండి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. కానీ, మరో కొత్త ప్రమాదం హెచ్చరిస్తోంది. అదే, బర్డ్ ఫ్లూ వైరస్. పక్షులు, కోళ్లను ఇప్పటికే నాశనం చేసిన ఈ వైరస్, ఇటీవల జంతువులకు కూడా సోకుతోంది. ఈ వైరస్ మ్యుటేషన్ చెంది మనుషులకు వ్యాపిస్తే, అది కోవిడ్-19 కంటే కూడా తీవ్రమైన విపత్తును సృష్టించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఫ్రాన్స్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ పాశ్చర్ నిపుణురాలు డాక్టర్ మేరీ అన్నే రామీక్స్ వెల్టి ప్రకారం.. ఈ వైరస్ మనుషులకు సోకడానికి వీలుగా రూపాంతరం చెందితే, పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఈ వైరస్ మనిషి నుంచి మనిషికి వ్యాప్తి చెందగలిగితే.. అది కోవిడ్-19 కంటే పెద్ద మహమ్మారిని తీసుకురావచ్చు. కోవిడ్-19 వచ్చిన కొత్తలో మనకు దానిని ఎదుర్కొనే శక్తి లేనట్లే, ఈ %ఎ%5 వైరస్‌ను ఎదుర్కొనే శక్తి కూడా ప్రస్తుతం ప్రజలకు లేదు. ఫ్లూ వైరస్‌లు పిల్లలతో సహా ఆరోగ్యంగా ఉన్నవారిని కూడా చంపగలవు. అందుకే దీనిపై జాగ్రత్త అవసరం. ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యానిమల్ హెల్త్‌కు చెందిన డాక్టర్ గ్రెగోరియో టోర్రెస్ ప్రకారం.. మనుషులకు ఈ వైరస్ సోకడం ఇప్పటికీ చాలా అరుదు. అందుకే మన రోజువారీ జీవితాన్ని మార్చుకోవాల్సిన అవసరం లేదు. ఒకవేళ మ్యుటేషన్ జరిగినా గతంలో కోవిడ్-19 ముందు ఉన్న దానికంటే ఇప్పుడు ప్రపంచం మెరుగ్గా సిద్ధంగా ఉంది. నిఘా వ్యవస్థలు, వ్యాక్సిన్‌లను తయారు చేసే సామర్థ్యం ఇప్పుడు పెరిగింది. మీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైరస్ అనేది బర్డ్ ఫ్లూలో అత్యంత ప్రమాదకరమైన రకం. జాగ్రత్తగా ఉండటానికి కొన్ని చిట్కాలు పాటించాలి.సోకినట్లు అనుమానం ఉన్న పక్షులకు లేదా జంతువులకు దూరంగా ఉండండి.కోడి మాంసం, గుడ్లను తినే ముందు బాగా ఉడికించాలి. పక్షులు లేదా జంతువులతో పని చేసే వారు వ్యక్తిగత పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలి.మీ చుట్టుపక్కల ప్రాంతాల్లో పక్షులు అసాధారణంగా చనిపోతే, వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వండి.మరో కొత్త వైరస్ టెన్షన్.. కోవిడ్ కంటే డేంజర్.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి..ప్రపంచం కోవిడ్ నుండి కోలుకుంటుండగా, %ఎ%5 బర్డ్ ఫ్లూ కొత్త ప్రమాదంగా మారింది. ఇది జంతువుల నుండి మనుషులకు వ్యాపిస్తే, కోవిడ్ కంటే తీవ్రమైన మహమ్మారి కావచ్చు. ప్రస్తుతానికి మనుషులకు చాలా అరుదుగా సోకుతున్నప్పటికీ, భవిష్యత్ పరిణామాలపై నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి..ప్రపంచం కోవిడ్ భయం నుండి ఇప్పుడిప్పుడే తేరుకుంటుంది. కానీ, మరో కొత్త ప్రమాదం హెచ్చరిస్తోంది. అదే, %ఎ%5 బర్డ్ ఫ్లూ వైరస్. పక్షులు, కోళ్లను ఇప్పటికే నాశనం చేసిన ఈ వైరస్, ఇటీవల జంతువులకు కూడా సోకుతోంది. ఈ వైరస్ మ్యుటేషన్ చెంది మనుషులకు వ్యాపిస్తే, అది కోవిడ్-19 కంటే కూడా తీవ్రమైన విపత్తును సృష్టించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఫ్రాన్స్‌కు చెందిన ఇన్‌స్టిట్యూట్ పాశ్చర్ నిపుణురాలు డాక్టర్ మేరీ అన్నే రామీక్స్ వెల్టి ప్రకారం.. ఈ వైరస్ మనుషులకు సోకడానికి వీలుగా రూపాంతరం చెందితే, పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఈ వైరస్ మనిషి నుంచి మనిషికి వ్యాప్తి చెందగలిగితే.. అది కోవిడ్-19 కంటే పెద్ద మహమ్మారిని తీసుకురావచ్చు. కోవిడ్-19 వచ్చిన కొత్తలో మనకు దానిని ఎదుర్కొనే శక్తి లేనట్లే, ఈ 5 వైరస్‌ను ఎదుర్కొనే శక్తి కూడా ప్రస్తుతం ప్రజలకు లేదు. ఫ్లూ వైరస్‌లు పిల్లలతో సహా ఆరోగ్యంగా ఉన్నవారిని కూడా చంపగలవు. అందుకే దీనిపై జాగ్రత్త అవసరం.ప్రస్తుతానికి భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు భరోసా ఇస్తున్నారు. వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యానిమల్ హెల్త్‌కు చెందిన డాక్టర్ గ్రెగోరియో టోర్రెస్ ప్రకారం.. మనుషులకు ఈ వైరస్ సోకడం ఇప్పటికీ చాలా అరుదు. అందుకే మన రోజువారీ జీవితాన్ని మార్చుకోవాల్సిన అవసరం లేదు. ఒకవేళ మ్యుటేషన్ జరిగినా గతంలో కోవిడ్-19 ముందు ఉన్న దానికంటే ఇప్పుడు ప్రపంచం మెరుగ్గా సిద్ధంగా ఉంది. నిఘా వ్యవస్థలు, వ్యాక్సిన్ లను తయారు చేసే సామర్థ్యం ఇప్పుడు పెరిగింది.మీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వైరస్ అనేది బర్డ్ ఫ్లూలో అత్యంత ప్రమాదకరమైన రకం. జాగ్రత్తగా ఉండటానికి కొన్ని చిట్కాలు పాటించాలి.సోకినట్లు అనుమానం ఉన్న పక్షులకు లేదా జంతువులకు దూరంగా ఉండండి.కోడి మాం సం, గుడ్లను తినే ముందు బాగా ఉడికించాలి. పక్షులు లేదా జంతు వులతో పని చేసే వారు వ్యక్తిగత పరిశుభ్రతను ఖచ్చి తంగా పాటించాలి.

# ఈ బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి లివర్ వ్యాధుల ప్రమాదం.. అసలు విషయం తెలిస్తే షాకే..



కొత్త అధ్యయనం ప్రకారం..మన బ్లడ్ గ్రూప్ కాలేయ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులైన ప్రైమరీ బిలియరీ కోలాంగైటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువ. బ్లడ్ గ్రూప్ వారికి ఈ ప్రమాదం తక్కువ. సరైన జీవనశైలి మార్పులు, ముందస్తు నిర్ధారణ కాలేయ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఈ లక్షణాలు ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి..సాధారణంగా మనం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే మన బ్లడ్ గ్రూప్ ఏంటనేది తెలుసుకోవాలనుకుంటాం. కానీ ప్రముఖ జర్నల్ ఫ్రాంటియర్స్‌లో ప్రచురించిన ఒక కొత్త అధ్యయనం ప్రకారం.. మన బ్లడ్ గ్రూప్ మన ఆరోగ్యం గురించి చాలా విషయాలను చెప్పగలదు. ముఖ్యంగా కొన్ని రక్త వర్గాలు ఉన్నవారికి ఆటో ఇమ్యూన్ కాలేయ వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని ఈ అధ్యయనం వెల్లడించింది



# మూటపల్లి లో ఎల్లమ్మ తల్లికి బోనాలు


వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 3జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మూటపల్లి లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఐదేళ్లకోసారి నిర్వహించే ఆలయ ఉత్సవంలో భాగంగా మంగళవారం రోజున ఎల్లమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించడం జరిగింది. భక్తులు ఇంటికో బోనంతో తరలివచ్చి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ఆలయంలో ఎల్లమ్మ తల్లికి పట్నాలు వేసారు...భక్తులకు అన్నదానం చేశారు..ఈ కార్యక్రమం లో సర్పంచ్ సంగెం కీర్తన రమేష్, నరేష్ గౌడ్, సురేష్ గౌడ్, రాజేశం గౌడ్, రాయలింగు గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# చలికాలంలో గుండెపోటు ప్రమాదం

# ఎందుకు పెరుగుతుంది? అసలు కారణాలు ఇవే!

చలికాలంలో శరీరం ఇప్పటికే వెచ్చగా ఉండటానికి జీవక్రియను పెంచడానికి ప్రయత్నిస్తుంది. మనం మార్నింగ్ వాక్ చేయవలసి వస్తే ఉదయం చలి నుండి మనల్ని మనం రక్షించుకోవాలి. మన తల, చెవులు, చేతులు, కాలి వేళ్లను కప్పుకోవాలి. మీ ఛాతీ.. గుండెపోటు వచ్చిందంటే చాలు ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని సార్లు ఒక్కసారి వచ్చిన గుండెపోటుతోనే మరణాలు సంభవిస్తుంటాయి. ఒకసారి వచ్చి వెళ్లిందంటే జాగ్రత్తగా ఉండటం మంచిదని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ మధ్య కాలంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య పెరిగిపోతోంది. ఉన్నట్టుండి గుండె పోటు వచ్చి కుప్పకూలిపోతున్నారు. ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గుండెపోటు రాగానే నిమిషాల్లో ఆస్పత్రికి చేరిస్తే గోల్డెన్ అవర్స్‌గా భావిస్తారు. ఇక చలికాలంలో గుండె సమస్యలు పెరుగుతాయి. గుండె సంబంధిత వ్యాధులున్నవారు చలికాలంలో అప్రమత్తంగా ఉండాలంటున్నారు. ఉదయాన్నే చలి మీ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ప్రత్యేకించి ఎవరైనా వార్మప్ లేకుండా వ్యాయామం చేస్తే లేదా సరిగ్గా దుస్తులు ధరించకపోతే ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. ఎపినెఫ్రిన్, నోర్‌పైన్‌ఫ్రైన్, కార్టిసాల్ వంటి కొన్ని హార్మోన్ల స్రావం పెరగడం వల్ల చాలా వరకు గుండెపోటులు ఉదయం 4 నుండి 10 గంటల మధ్య వస్తాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇవి ఆక్సిజన్ డిమాండ్, రక్తపోటు పెరుగుదలను ప్రేరేపిస్తాయి. ఇది కాకుండా ఎండోథెలియల్‌ప్రొజెనిటర్ కణాల స్థాయి తగ్గడం కూడా గుండెపోటు అవకాశాలను పెంచుతుంది.



# శీతాకాలంలో డి-విటమిన్ లెవెల్స్

# పెంచే 3 ఫుడ్ సీక్రెట్స్! ఎండతో పనేలేదు

ఆరోగ్యానికి అత్యంత అవసరమైన పోషకాల్లో విటమిన్-డి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం ఎముకల బలానికే కాకుండా, కాల్షియం, ఫాస్ఫరస్‌లను శరీరం గ్రహించేలా చేసి, రోగనిరోధక వ్యవస్థను శక్తివంతం చేస్తుంది. విటమిన్-డి మన మానసిక స్థితిని, శక్తి స్థాయిలను కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, చలికాలంలో సూర్యరశ్మి తక్కువగా దొరుకుతున్నందున, కేవలం ఎండపైనే ఆధారపడకుండా, విటమిన్-డి స్థాయిలను పెంచుకునేందుకు ఆహార మార్గాలు తప్పనిసరి. విటమిన్-డి లోపం చాలా నెమ్మదిగా మొదలవుతుంది. అందుకే అలసట, బలహీనమైన ఎముకలు వంటి లక్షణాలు త్వరగా కనిపించవు. వృద్ధులు, రాత్రి షిఫ్టుల్లో పనిచేసేవారు, ఎక్కువగా ఇళ్లలోనే గడిపేవారు, నలుపు రంగు చర్మం ఉన్నవారు, పూర్తిగా శాకాహారం తీసుకునేవారు ఈ లోపానికి గురయ్యే ప్రమాదం ఉంది. ఈ లోపం రాకుండా చూసుకోవాలంటే, నిత్యం కొన్ని ఆహార మార్పులు చేసుకోవడం ఉత్తమం.కొవ్వు చేపలు, పుట్టగొడుగులే కీలకంసూర్యరశ్మి సరిగా లేనప్పుడు ఆహారమే ప్రధాన ఆధారం. సాల్మన్, ట్యూనా, మాకరెల్ వంటి కొవ్వు అధికంగా ఉన్న చేపల్లో విటమిన్-డి పుష్కలంగా లభిస్తుంది. ఈ చేపలను వారానికి కనీసం ఒకటి రెండు సార్లు తీసుకుంటే, శరీరానికి కావాల్సిన విటమిన్-డి మోతాదు సులువుగా అందుతుంది. అంతేకాదు, వీటిలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మెదడు, గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శాకాహారులకు అత్యుత్తమ మార్గం పుట్టగొడుగులు (మష్రూమ్స్). కొన్ని రకాల పుట్టగొడుగులు కిరణాలకు గురైనప్పుడు విటమిన్-డి2ను ఉత్పత్తి చేస్తాయి. అలాగే, గుడ్డు పచ్చసొనలోనూ కొంతమేర విటమిన్-డి నిల్వ ఉంటుంది. రోజువారీ ఆహారంలో వీటిని చేర్చుకోవడం ద్వారా లోపాన్ని అధిగమించవచ్చు. ఫోర్టిఫైడ్ ఆహారాలు, పరీక్షలుసహజంగా విటమిన్-డి నిల్వ లేని కొన్ని ఉత్పత్తులకు అదనంగా దీన్ని జోడించి అమ్ముతారు. వీటినే 'ఫోర్టిఫైడ్ ఆహారాలు' అంటారు. విటమిన్-డి కలిపిన ఆవు పాలు, మొక్కల ఆధారిత పాలు, పెరుగు, సిరియల్స్, నారింజ రసం వంటివి అందుబాటులో ఉన్నాయి. వీటిని కొనేముందు, లేబుల్‌పై విటమిన్-డి చేర్చబడినట్లు నిర్ధారించుకోవాలి.